సీ॥ యిందిరేశానన్ను ♦ నిపుడుబ్రోవకయున్న ♦ దయవక్తినీకవు నరసిచూడు। స్నేహితుల్ బంధువుల్ ♦ చెంతజేరుటలేదు ♦ వారిపై యాశనే ♦ వదలుకుంటి। యితరులపై యాశవీడితియికనీవె ♦ దిక్కుగానామది। దిట్టపరచి। నీవెనాకార్యంబు ♦ నెరవేర్తువనిమెక ♦ గుని సిల్పియుంటినో ♦ గుహానివరద।

గీ॥ యింకనాలస్యమునుజేయునింపుగాదు ♦ కార్యసాఫల్యమునుజేసి ఘనతజూపు। సుబ్బరాడ్వరదా హరీ సురనుతేంద్ర రమ్యగుణసాంద్ర మాట్రేరురామచంద్ర॥ 97

సీ॥ నారదతుంబుర ♦ నందివాహనులను ♦ నీవురక్షించుట నిజమొ మైతె। ద్రౌపతిప్రహ్లాద ♦ దంతీంద్రసుగ్రీవులను ♦ నీవురక్షించుట నిజమెమైతె। అర్జునాహల్యల ♦ నంబరీషాదుల ♦ నీవురక్షించుట నిజము మైతె: ఉద్ధవకౄరాది ♦ నుత్తమపురుషుల ♦ నీవురక్షించుట నిజమొ మైతె।

గీ॥ వేగరక్షించుమయిపుడువన్నోదక్కుచుంక ♦ లేదుమునిమానసబ్రహ్మయాదిదేవ ♦ సుబ్బరాడ్వరదా హరీ సురనుతేంద్ర రమ్యగుణసాంద్ర మాట్రేరురామచంద్ర॥ 98

సీ॥ కూర్మదాసుక్కచేల ♦ కుచేలబాలక ♦ [illegible] నీవుబ్రోవించుట నిజముమైతె। నరసింహమేక్కభక్ ♦ నానకదాసు నీవుబ్రోవించుట నిజముమైతె। యిందిరేశుండనీ ♦ వెంచుమి ♦ [illegible] యాపదబాపి మరియు। నాహృదయంబులోనుంటి యుండిన మూలువుండి యనునట్టి కోరతదీర్పు॥

గీ॥ దీర్ఘలేకున్ననీగుట్టుతెల్లమాను ♦ గానమర్యాదనిల్పుకో కంతుజ
నక। సుబ్బరాడ్వరదా హరీ సురనుతేంద్ర రమ్యగుణసాంద్ర మార్తే
రురామచంద్ర॥ 99

సీ॥ ధర్మంబునిల్పి యు। ధర్మంబుబాపను అవతారములుదాల్చుటం
తనిజమె। దాప్రతిపహ్లాదు దంతీంద్రుధ్రువులాది సుజనులగాచుట
నిజముకలిలో। జయదేవకభీరు ♦ జనసక్కుమీరాది ♦ దాసులబోచు
ట ♦ తద్యమరయ। భక్తులకునుగల్గె ♦ బాములద్రుంచియు ♦ నేర్పుగా
బోచుట ♦ నిజమునిజము।
గీ॥ గానవినునమ్మువారలకష్టములను ♦ బాపకుంమవె ధరణిలో ♦
పాపనాశ। సుబ్బరాడ్వరదా హరీ సురనుతేంద్ర ♦ రమ్యగుణసాంద్ర
మార్తేరు రామచంద్ర॥ 100

సీ॥ శ్రీరామజయరామ ♦ సీతామనోహరా ♦ మారుతాత్మజసేవ్య
మంగళంబు। దశరథాత్మజ దుష్ట ♦ దానవసంహార ♦ మాతపిత్రులసేవ్య
మంగళంబు। సాకేతపురవాస ♦ సాధురక్షణదుష్ట ♦ మదనాశనానీకు
మంగళంబు। అహల్యరక్షణా ♦ యాశ్రితపాలనా ♦ మాధవానీకిదె
మంగళంబు।

గీ॥ మదనజనకుండనీకిదేమంగళంబు ♦ మహిసుజనపాలనీకతి ♦ మంగ
ళంబు। సుబ్బరాడ్వరదా హరీ సురనుతేంద్ర ♦ రమ్యగుణసాంద్ర మా
ర్తేరురామచంద్ర॥ 101

శ్లో॥ సంసారసర్పదష్టానామ్ ♦ జంతూనామవివేకినామ్।
శ్రీరామచంద్రపాదాబ్జం ♦ స్మరణంపరమౌషధమ్॥
శ్రీరామచంద్రశతకము సంపూర్ణము.

శ్రీవేణుగోపాలస్వామి పరబ్రహ్మార్పణమస్తు.
శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్లో॥ గుణదోషౌబుధాగృహ్ణ ♦ న్నిందుక్ష్వేళావివేశ్వరః।
శిరసాశ్లాఘతేపూర్వం ♦ పరంకంఠేనియచ్ఛతి॥

[1922-23 వ్యయుక్తిక 1929-30 లక్ష్మీకాంత పత్రికలనుండి పునర్ముద్రితము.]

శ్రీహయగ్రీవాయనమః

(కవి వైరాగ్యము)

సీసశతపాదమాల.

1. దివ్యస్థలంబులన్ నీటుగానుండియు ♦ పుణ్యమానవులచే పొల్పుమీర
2. ధనధాన్యసంపదల్ తరుచుగాగల్గియు ♦ నాగరికతతోడ భోగమలరి
3. తేజరిల్లెడియాంధ్ర ♦ దేశంబులో నెట్టి ♦ పాపంబులైనను బాపివేగ
4. కోర్కెలనొసగెడి ♦ గోదావరీకృష్ణ మధ్యమాస్థైరుగ్రా ♦ మంబునందు
5. రాట్వంశజులలోని ♦ రాజిల్లెతామస ♦ పాలగోత్రజులని ♦ బరగినట్టి
6. వెలగలవారిలో వేడ్కగాజన్మించి ♦ వర్తకంబున కడువాసికెక్కి
7. రమణీయమైనట్టి ♦ రాజయాఖ్యనిసతీ ♦ గంగమాంబనునామె ♦ గర్భమందు
8. బుట్టవెంకటరెడ్డి పురుషసోదరుడై ♦ యుండగాపెద్దలు తండ్రితండ్రి॥
9. నామధేయంబును నయముగాబెట్టగా ♦ సుబ్బారెడ్డందురు సురుచిరముగ
10. బాలుండనైమూఢ భక్తిసల్పుచునుండు ♦ నంతలోమాకల్మి ♦ యణగిపోయి
11. హీనస్థితియుమమ్ము ♦ హెచ్చుగానంటనా ♦ యన్నకునింటిబా దంటకుండి
12. పనిజేసితెచ్చినా పైకంబుచేతను ♦ పరకాంతలతోపొందు బడయుచుండ
13. యింటిలోపలకడు నిబ్బందిగానుండ ♦ జనకునిమదిచెడ జననినన్ను
14. బడిమానియునుకూలి ♦ పనికివెళ్లుచుటన్న ♦ తల్లియాజ్ఞనుమది దగవహించి
15. గుదురుగానేనప్డు కూలిజేయుచునుండు ♦ నాటికిశ్రీరామనవమివచ్చి
16. రథయుత్సవముతోడ రామచంద్రుడపుడు ♦ వేంచేయుచుండనే కొంచదశతో
17. జూచుచునుండగా సొంపుగా జనులెల్ల ♦ పండ్లనురథముపై బరపుచుండ
18. రథముకాశితములు రాలుచునుండగా ♦ నేనేవేసితినని మానసముతో
19. గ్రామాధికారి నన్ ♦ కఠినోక్తులనుబల్క ♦ నెక్కుడచింతతో నింటికేగి
20. అన్నపానములిడి యైదుదినంబులు ♦ ఏకద్వజముగనే నేడ్చుచుండు
21. జననినన్నునుజూచి జగుసంగతివిని ♦ హరినిధ్యానించుమనకతెగలియు
22. ననుచుబల్కగనునా ♦ కంతటినుండివై ♦ రాగ్యంబుమెండయ్యె రయముగాను
23. హరినామసుధమీద యామోహమునుజెంది ♦ పెద్దలవాక్యముల్ ప్రీతితోడ
24. వినుచుసద్గ్రంధముల్ వేడ్కగాజూచుచు ♦ నుండంగనల్పులు ♦ మెండుగాను
25. తగదిట్టిగ్రంధముల్ తగదుజూచిననీదు ♦ మతిచెడుగావున మానుమనుచు
26. యెంతగాజెప్పిననంతయువినకవి ♦ పెడచెవుల్ బెట్టుచు ప్రీతితోడ
27. పెద్దలసేవించి పేరాశతోహరి ♦ నామంబునామదిన్ ♦ ప్రేమమీర
28. స్మరియించుచునురెండు ♦ సంవత్సరంబులు ♦ దినమొకటింటికి డీటుగాను

29. కుంచెడువడ్లకు ♦ కూలిజేయుచునుండి ♦ సారసాక్షునిగొల్చు సమయమందు
30. మామసోదరిభర్త ♦ మముబ్రోచుననుచును ♦ బల్కి రంగూనుకు బయలుదేరి
31. వెళ్లికుజనులతో ♦ వేడ్కగాదిరుగుచు మాకుజెప్పినప్రజ్ఞ మరచిపోవ
32. అంత నాయన్నటకరుదెంచియాతని ♦ అండజేరిద్దరు మెండుగాను
33. వైరముల్ బెట్టుక వారొండొరులునప్డు ♦ మాటలాడకనుండి మరియునన్ను
34. రమ్యమైనట్టియా రంగూనుపురముకు ♦ భావమరదినన్ను బంపుమనుచు
35. జాబులువ్రాయగా జననిజనకులునన్ను ♦ పనుదెంచుమనియాజ్ఞ సరగునొసగ
36. మాతపితృలయాజ్ఞ మదిలోననిడుకొని ♦ స్వగ్రామమిడచియు జనుచునుండ
37. మార్గమున్ గురుకృప మదికిచేకూరగా ♦ ఆనందమునరంగ ♦ మునుగగాను
38. భావమరదియునన్ను బహుబాములనుబెట్టి ♦ నంతనా యన్నకడ కరుగుదెంచ
39. అన్నచెంతకుజేర ♦ నాతడుకుజనుల ♦ స్నేహంబులనుగూడి స్త్రీలపొందు
40. జేసిసంకటములు జెందనేనతనిని ♦ స్వగ్రామమునకును సరగునంపి
41 ఆర్యులతోగూడి హరినిస్మరించుచు ♦ ఆనందమునుజెంది అయిదువత్స *
42. రములునేనుండయా రంగనిపురమునా ♦ యన్నమరలరాగ నతనినేను
43. యేలవచ్చితివన యింటిదగ్గరతల్లి ♦ తండ్రులునీకొరకు తల్లడిల్లి
44. చింతించుచుండెను శీఘ్రమేనింటికి ♦ రమ్మనిబల్కెనే సమ్మతించి
45. ఆగురెండునెలలు అప్పుకొంచెముపుండె ♦ అదితీర్చి వెళ్లువాడనగనతడు
46. పనిజేసితెచ్చినా పైకమితరులకప్పు ♦ బెట్టుచుననుగూర్చి పెద్దతాతో
47. వీడిపాటేలనుయింటిదగ్గరను మా ♦ తల్లిదండ్రులతి తల్లడిల్లి
48. విలపించుచుండెను వేగమేరమ్మంటె ♦ రాకుండెననుచును రవ్వజేయ
49. వానమనంబిసికియు ♦ నతనినియింటికి వెళ్లుమన్నతడు కడ్పేడ్కతోడ
50. మౌల్మెనుకలకతా మొదలగుపట్టణముల్ ♦ చిత్రముల్ జూచింటికి జేరనెంచి
51. వార్త సేవినికడు వైరాగ్యమునుబూని ♦ హరినిగనుగొననెంచి యపుడువేగ
52. అన్నపానముమాని అడవికేగియుకడు ♦ దీక్షతోనుండియు ♦ తిరుగుచుండి
53. ఫలవృక్షములకడ ♦ పండియుండిననవి ♦ భక్షించనుండ సద్భక్తినుండ
54. చెట్టుక్రిందుండ నా శ్రీహరియప్పుడు ♦ వడియరూపుతో నా వద్దకొచ్చి
55. పండ్లుదిన్వేమని బలుకుచుతానప్డు ♦ పండ్లేరిదెచ్చినన్బట్టుమనుచు
56. దోసిటబోసియు దోషాహరుండప్డు ♦ తినమనినోటికందియ్యగాను

---

* ఇచ్చట మద్గురువర్యుని శిష్యురాలును నన్ను కన్నతల్లికన్న నెక్కువగా ప్రేమించి నాకు భక్తిజ్ఞానాభివృద్ధికితోడ్పడిన శ్రీమతియేగు నారాయణమ్మనుగురించి గ్రంథవిస్తరభీతిచే విడచితిని అయ్యది మజ్జీవితచరిత్రలో పూర్తిచేయబడును.

57. అపండ్లుపండ్లకు నంటగానెనమిత ♦ దాహంబుయవ్వ నేడాశరధిని
58. నీళ్లుకావలెనని నేర్పుచేబల్కగా బొంబాయినొకదాన్ని పొందుపరచ
59. అచటికిబోయి నే నదిమూడలేదయ్యె ♦ తిరిగిచూడగహరి మనుగుపడగ
60. అంతటినుండినే నాహరిన్ దలచుచు ♦ రెండువత్సరములు మొందుగాను
61. భక్తిసల్పుచునుండి భగవంతుడనెవాడు ♦ భక్తులపోషించె భారమంత
62. ఖూనునోలేదో యనొప్పించినేచూడనా ♦ సకలకార్యంబులు జరుపనాను
63. హరిపైనవైరాగ్య మతివిస్తరించియు ♦ ఆసక్తితనుకీర్తనల్లుచుండి
64. రమణీయమైనట్టి రంగూనుపురమిడచి ♦ చెన్నపట్టణమునకు చేరివేగ
65. శ్రీరంగమునకేగి శ్రీరంగనాథుని ♦ సేవించి మాట్టేరు శీఘ్రముగను
66. జేరియుకుశలజేసి ♦ జీవింపదలచనా ♦ హరిమాయయేమొగా ♦ నమితముగను
67. యింటిలోవారంత యోగినిష్ఠులైయుండి వేడ్కతోహరినినే వినుతిజేయు
68. వేళలనామది వినుకింపసాగగా ♦ ప్రాపంచసుఖనాశ బాసివేగ
69. బ్రహ్మచార్యవ్రతమునే భక్తిసల్పుచునుండ ♦ హరికృపచే నైత మమితముగను
70. కలుగనేహరిగుణ గణములగూర్చిశ్రీ ♦ రంగనాథనామకీర్తనలుమదన
71. గోపాలశతకంబు గోపాలచర్యలు ♦ దసరపద్యములుగ ♦ దగరచించ
72. స్నేహితుల్ జూచవి శీఘ్రంబుగానచ్చు ♦ వేయింపథనమొసగి వేడ్కతోడ
73. యిట్టులనే హరికథగ నేచరిత్రముమైన ♦ వ్రాయప్రోత్సాహంబు వాయచేయ
74. జదువలేనందుచే చక్కగానేకథలు వ్రాయుమనాయని ♦ వగపుజెంద
75. చింతేలనీవింక శీఘ్రమేనాయంతరంగభక్తులకథల్ ♦ రయముగాను
76. అరంభమునుజేయు మంతనేజేతని ♦ శ్రీహరిస్వప్నమున్ జెప్పగాను
77. ప్రహ్లాదధ్రువకథల్ భక్తిచేవ్రాసియు ♦ జయదేవచరిత్రంబు చక్కగాను
78. వ్రాయుచుండగ వైశ్య వైధవ్యనొక్కతివచ్చియు భక్తిచే వగలుగుల్క
79. నేకూడమీవలె నిజమైనబ్రహ్మచార్ వ్రతమునుబూనితి వానిగాను
80. యిలభక్తులనుజేర యిష్టంబులేకమీ ♦ సంగతిప్పుడుదెల్పి సరగునాను
81. మీసన్నిధికివస్తి మీరునాపైదయబూని సద్బోధను ♦ పొందుగాను
82. జెప్పుడుమీకిదే జేజేలుచేతునన్ ♦ నక్కవినయంబులు పెక్కులుగను
83. జేయనేనప్పుడు ♦ శీఘ్రమేయామెను ♦ పొమ్మనిబల్కితియుమ్మలేక
84. బల్కచామెనుజూచి ♦ భవ్యులన్ జేరు నీ ♦ సంశయంబులుదీరు సరగునాను
85. గానినావంటిలన్ కళుగాయలనుజేర ♦ అపకీర్తిచేకూరు నరయగాను
86. భక్తిమహిమ్మనుదెల్ప పసివాడనేగాన ♦ నీకుబోధించేటి నేర్పులేదు

87. అదియు గాకను నేను అతిదరిద్రుండనైయుంటిని గాన నా యింటికొస్తి
88. నీదువర్ణంబులో నిన్ను నిందింతురు ♦ అపకీర్తి సభలనన్నింటియుండు
89. గాన నోతల్లి నీఘన వైరాగ్యంబు ♦ బ్రాహ్మణులకో యితర్భక్తులకునో
90. జూపించి సద్బోధ ♦ సౌఖ్యగా వినుము నా ♦ దరికి రావద్దని తిరుచు గాను
91. జెప్పామెనన్నేమి చేయదలంచిరో ♦ నీతివాక్యంబులు నింపుగాను
92. జెప్పుచు ననుజూచి చిన్నవానైన మీ ♦ వైరాగ్యమును జనుల్ వాసిగాను
93. జెప్ప నేవినివస్తి శీఘ్రంబుగా మీరు శిష్యురాలిగ నను ♦ జేసుకొనుడి
94. పరులు నన్నేమన్న పాటిచేయను గాని ♦ మిమ్మిత్తన్నేమన్న మీరు కూడ
95. లెక్కచేయక మదిన్ లేశంబురైనను ♦ సంశయించక యిష్టు సరగు నాను
96. మీకు తెలిసిన బోధ నాకు బోధింపుడన్ ♦ బల్కనేకించెత్తు భక్తితోడ
97. పతివ్రతకథలను బాగుగా వినిపించుచుండ గానన్నామె ♦ జూచి వేగ
98. ధ్రువగాధ నాకు సంతోషంబుగానుండె కారణంబట్టిది గలిగె నాకు
99. గాన నాపాత్రంబు గ్రక్కన నచ్చునే ♦ యించుము పైకంబు యిచ్చెదంచు
100, నుడువ నేనమ్మక నూరకుండగ నామె ♦ భాష లెన్నోజేసి బహువిధముల
101. జెప్పగా నచ్చుకు శీఘ్రంబుగానివ్వ ♦ అచ్చువారగ దిగూర్ప నమితముగను
102. ఆలస్యమును జేయు నంతలోపల నామె ♦ దరికిరామానియు ద్రవ్యమివక
103. నుండచ్చువారప్డు నోటీసులంపియు ♦ దావాను పెట్టను తలచియుండ
104. దసరాపద్యములలో తగనిశృంగారంబు ♦ కూడదనిదుష్టులు కీడుచేయ
105. ంగా నెంచిఅర్జీలు గ్రక్కునబంపగా పోలీసు వారప్డు జాలిలేక
106. కాఠిన్యమున మేజ ♦ స్త్రీటుదగ్గర నేను బెట్టిత్రిప్పుచునుండ భీతివిడచి
107. శ్రీహరిపైమది ♦ జేర్చి దుర్మతినామ ♦ వత్సరమాషాఢ మాసమందు
108. పద్మనాభునిపైన పద్యములను వ్రాయు ♦ నంతలో కేసులు నంతరింప
109. జేసెను గాన నీ సీసపద్యంబులు ♦ భక్తితో నెవరైన పఠనజేయు||

గీ|| చున్నవారలు కష్టంబులెన్నిరైన । బాసి హరికి జేరకుండునే పాపనాశ
నుబ్బరాద్వరదా హరీ సురనుతే: ద్రి రమ్యగుణసాంద్ర మాష్టేరు రామచంద్ర||

శ్లో|| రాశబ్దోచ్చారమాత్రేణ । ముఖాన్నిర్యాంతి పాతకః
పునఃప్రవేశభీత్యాచ । మకారస్తుకవాటవత్ ||

కవివైరాగ్యమను
సీసపద్యశతపాదమాల
సంపూర్ణము.
శ్రీవేణుగోపాలస్వామిపరబ్రహ్మార్పణమస్తు
శ్రీ. శ్రీ. శ్రీ.

శ్రీవెలగల సుబ్బారెడ్డిగారిచే రచియింపబడిన గ్రంథములు.

1. శ్రీరంగనాథనామసంకీర్తనలు వెల ప్రతి 1కి 0—6—6
2. ప్రహ్లాదచరిత్రహరికథ ... ... 1—0—0
3. మదనగోపాలశతకము. ... ... 0—2—0
4. ధ్రువచరిత్ర హరికథ ... ... 0—12—0
5. దసరాపద్యములు (కృష్ణలీలలు) ... ... 0—2—0
6. రామచంద్ర శతకము ... ... 0—2—0
7. ముకుందశతకము ... ... 0—2—0
8. జయదేవచరిత్ర హరికథ ... ... 1—0—0♦
9. సుబ్బరాడ్జ్ఞానరామాయణము ... ... 0—2—0
10. గజదొంగ వైరాగ్యము (ప్రహసనము) ... ... 0—8—0
11. శ్రీనమ్మాళ్వారికులప్రశంస. ... ... 1—4—0
12. ప్రచ్ఛన్నక్షత్రియ (కమ్మరెడ్డి కాపువెలమ)కులప్రబోధము ... ... 0—8—0
13. పంచమ (ఆదిమాంధ్ర)కులప్రబోధము ... ... 0—2—0
14. భరతమాతస్తవము ... ... 0—2—0♦
15. వైకుంఠైకాదశివ్రతప్రశంస (పార్వతీ పరమేశ్వర సంవాదము) ... ... 0—4—0
16. పరమార్థప్రబోధము. ... ... 0—4—0
17. ప్రచ్ఛన్నక్షత్రియ (కమ్మరెడ్డికాపువెలమ)కులప్రకాశిక. 2—0—0♦
18. ముక్కోటైకాదశి మహాత్మ్యము (పద్యకావ్యము) 0—4—0
19. పుష్యశుద్ధైకాదశిమహాత్మ్యము (కృష్ణార్జునసంవాదము) 0—1—0
20. శార్దూలవృత్తపంచవింశతిమాల 0—1—0 21. శ్రీవేణుగోపాలభక్తిరసాయనామృతసారంబుయును వెలగల సుబ్బారెడ్డిగారి కీర్తనలు 1భాగము 0—1—0 22. డిటో 2వభాగము 0—1—0 23. డిటో 3వ భాగము 0—2—0. 24 డిటో 4వ భాగము 0—1—0

♦ ఈ గుర్తుగల గ్రంథములు ముద్రణము కాలేదు.

శ్రీ వేణుగోపాలభక్తలీలామృతలహరి

శ్రీ వెలగల సుబ్బారెడ్డిగారి గుణగ్రంథప్రశంస.

కవులు పండితులు యభిప్రాయములు.

1. కం॥ వెలగలిగెనునీకతమున వెలగలకులమెల్లసర్వవిద్యాన్వితమై
వెలవెలవిడిచెనుభళియిక వెలగలశ్రీసుబ్బిరెడ్డి వేల్పులగిడ్డీ॥

సీ॥ పరికింపమదనగోపాలశతంబిల నత్యంతభక్తిచేనతిశయిల్లె
ధ్రువమెలర్పగమయా ధ్రువచరిత్రంబెల్ల । నద్భుతస్ఫురణచే నతిశయిల్లె
అహ్లాదకరముచే । ప్రహ్లాదచరితంబు మోక్షదాయకముచే మొనసియుండె
భక్తియుసరసంబు బహువిధిలోకోక్తి । యనురాగములచేత నతిశయిల్లె

గీ॥ బాలురునువృద్ధజనములుపండితులును । చదివినంతనెమోదంబు సౌఖ్యమొదవు
ముదముతోడుతఈగ్రంథములనుయెల్ల। కరుణతోజూచిదేవుడు గాచుగాత॥

మకాం ఆచంట.
20—9—1924

ఇట్లు విధేయుడు,
కరి అచ్చిరెడ్డి.
ఆచంట సబుపోస్టుమాష్టరు.

2. కం॥ శ్రీరఘురాముడు వెలగల ధీరుండగు సుబ్బిరెడ్డి ధీరస్వాంతున్
కోరికలుదీర్చినాయువు । కారుణ్యముతోడబ్రోవు ఘనవిభవముల్సా॥

గీ॥ చిన్నతనమున శ్రీహరిసేవగలిగి । చదువులేకనె కవితంబుసహజగలుగ
కథలలోనీతిభక్తులుగరపితివిగ। సుజనగుణగణ వెలగల సుబ్బిరెడ్డి॥

గీ॥ రేదురెల్లరుశూరులై రెడ్డులనియు। బిరుదముధరించిధరనేలి ప్రీతిమీర
కవులుపండితులై కీర్తిగాంచినట్టి । దొడ్డవారలుమీరెడ్డి దొరలుగాదె।

గీ॥ అట్టిక్షత్రియకులమునందపనిబుట్టి । పసితనంబునగురుకృపన్ బడసిభక్తి
జ్ఞానవైరాగ్యములు వెద । జల్లినట్టి సుబ్బరెడ్డీంద్రనినుబొగడబ్బురంబె।

కం॥ నీకథలొకమారిన్నను । రాకన్మానదుసుబుద్ధి రహిమూర్ఖమదుల్।
ఆకర్ణింపరెభక్తిని । చేకొనివైరాగ్యమొందిరెందును పరమున్॥

కం॥ ధ్రువప్రహ్లాదునిచరితలు । నవరసములునిండియుండె నార్యులుమెచ్చన్।
భువినీదుకీర్తిహెచ్చియు రవితారలరీతివెలయు రభసంబొప్పన్॥

కొత్తపల్లి
ప॥ గో॥ జిల్లా.

ఇట్లు చాగంటి వీరభద్రరావు
6—4—1924

3. శ్లో॥ మాతృవత్పరదారాంశ్చ ♦ పరద్రవ్యానిలోష్టవత్
ఆత్మవత్సర్వభూతాని । యఃపశ్యతిసపశ్యతి॥

అను నీతివచనానుసార మీగ్రంథకర్తగారు నడచుకొనుచున్నారనిన సత్యేతరముకాజాలదు. వీరు మద్గురువర్యునికి ప్రియశిష్యులౌటచే నాకాత్మబాంధవ్యులును

కొంతకాలము మత్సన్నిధిని ప్రియపుత్రవత్తుగా మెలంగియుండుటచే వీరిని నేను బాగుగా నెఱుంగుదును. (శ్లో॥ గిరాం మయూరా గగనే పయోదాః లక్షాంతరే భానుర్జలేచ పద్మం। ద్విలక్షసోమోకుముదోత్జలాని। స్నేహబంధుశ్చకథాచిదూరః)। అను నా రోశక్తిరీతిగా వీరు యిప్పుడు నాకు దూరమందున్నను రాయంచదమిశభక్తి ప్రపత్తులుంచి తమచేరచియింపబడిన గ్రంథములను పంపియుండుటచే నేనవివందనపూర్వకముగా నందుకొని కాకతాళీ న్యాయంబున చవిజూచితిని ఇంత పసితనంబులో నిట్టియనుభవముగల్గుటజూడ (శ్లో॥ నాదేవాంశో ధరాత్మన్నం నావిష్ణుః పృథ్వీపతిః నాపృషీసురుతే కావ్యం నారుద్రః క్రమపాఠకః॥) అనునట్లు గతజన్మసుకృతని శేషమున శ్రీలక్ష్మీనారాయణునియొక్క కృపయే మూలకారణము. గ్రంథములయందలి శైలి సులభమై మృదుమధురమై నీతిభక్తిజ్ఞానవైరాగ్యంబు లత్యంతసులభోపాయంబుగా బోధించునవియగుటచే సకలజనమనోరంజకమై యలరారుచున్నవి. కవియే వైరాగ్యశీలయై బ్రహ్మచారిణ్రితమునుబూనియుండ ఇక వీరు వ్రాసినగ్రంథములు మాత్రము వేరుగా నుండునా? కాబట్టి ఈగ్రంథములలో ననేక సద్విషయంబులిమిడియుండుటచే నీతిప్రజగంజితభై కబీరుదాసు చారిత్రముతో తులతూగుచున్నవనిన అతిశయోక్తి కాజాలదు. ఈగ్రంథములు పండితపామరులకు అత్యంతశ్లాఘాపాత్రమై యుండుటచే సంగీతజ్ఞులే గాక స్త్రీపురుష బాలవయోవృద్ధులలో నెవ్వరైనను గాని నొక్కొక్క ప్రతిని తమదగ్గర నుంచుకొనినచో ననేక ధర్మంబులు బోధపడగలవని నాయభిప్రాయము. నీబాలికవికింకా భగవంతుని కృపచే భక్తివైరాగ్యంబులభివృద్ధియై శాశ్వతాయురారోగ్యంబులను బడసి లోకోపకారంబుగా ననేక గ్రంథములు రచియించుగాక యని పరాత్పరుని స్మరించుచు విరమించుచుంటిని.

జగన్నాథపురం.	ఇట్లు విధేయురాలు
గోదావరిజిల్లా.	యేగు నారాయణమ్మ.

4\. గీ॥ నీవుగురునొద్దవిద్యలు నేర్వకున్న । శాస్త్రలక్షణముల్ బహుజదువకున్న
ప్రాదకవులతో తుల్యబు బడసితన్న । దొడ్డగుణ వెలుగల సుబ్బిరెడ్డిమిన్న॥

ఉ॥ దానవవైరిభక్తియు స । దాబుధసన్నుతనీతినిర్మల
జ్ఞానమునీకుపూర్ణముగ । గల్గెనటంచును గాంచినాడనే
లాననీవుజేయుప్రహ । లాదచరితలోనున్నకల్పన
ధ్యానవిధానభక్తిపద । ధర్మములనుబరికించుటన్ ధరన్॥

సీ॥ నవలలుకొందరి నగులకుహర్షంబు । హాంకథల్ కొందరికనుకతంబు
దేశచారిత్రలుదృష్టికొందరికిని । కథలు వేరొకరికి కౌతుకంబు

నాటకంబులుబహు । నాణ్యంబుకొందరి కరయప్రబంధముల్ బరఁగుపిర్రితి
శతకముల్ కొందరి జనులకుమోదంబు । ప్రహసనల్ కొందర్ ప్రజలకరిది
గీ॥ నీవురచియించుగ్రంథముల్ నిఖిలమనుజ । సమ్మతంబయిభువిగొనసాగుగనచు
డిడిజినపనివేంకట్రాట్కవినిసేను । మెచ్చుచును మదభిప్రాయమిట్లిచ్చినాను

ఇట్లు జినపనీని వెంకటామరాజుకవి, భట్లమగటూరు.
పశ్చిమగోదావరిజిల్లా.

5. మహారాజరాజశ్రీ వెలగల సుబ్బారెడ్డిగార్కి—

ప్రియసోదరా! తమరు నాభర్తద్వారా పంపించిన పాత్రంబును నందుకొని సాంతంబుగ పఠించితిని. ఇట్టి యపూర్వవిజ్ఞానము తమకెలువడినందుకు నామానసంబెంతయు నానందపరవశంబైనది. ఏపాత్రంబును పఠించినను తమరికిగల దైవభక్తియే వ్యక్తమగు చున్నది. వెంటనే పుత్త్రగము వ్రాయుచుందులకు నన్ను మన్నింతురుగాక. తమను భగవంతుడింకను చిరకరారోగ్యమైశ్వర్యంబులనొసంగి భాషాసేవజేయించుగాక యని సర్వేశ్వరుని ప్రార్థించుచు విరమించు .... భవదీయసోదరి

రాజమండ్రి
27-6-1923.

పులవర్తి కమలావతీదేవి.

6. కం॥ ధరమాట్రేసుపురంబున । పరమాత్మునిభక్తిగలిగి పసితనంబునశ్రీ
హరికథలు వ్రాయగల్గుట । పరమేశునికృపయెగాక పఠన చేవశమే॥
ఉ॥ తామురచించినట్టికథ । ధారశిలోపలనీతిపుంజమై
పామరపండితోత్తములు । భక్తులువృద్ధులు కాంతలాదిగా
యేమనుజుండుజూచినను । యింపుజనించియు భక్తిబూనిఈ
భూమిలోభోగభాగ్యములు । పొందసహిష్టము జెంది వేగశ్రీ
స్వామినిజేరగోరుటకు । చక్కనిబుద్ధిని పొందశక్యమే॥
గీ॥ యెచ్చుటనుజూచినన్లైనముచ్చటగను । నీతిభక్తియుజ్ఞానంబు నేర్పుమీర
పొందుపరచితివాహాహాపుడమినరులు । జూచినింపగునట్టుల సుబ్బిరెడ్డి
కం॥ యింపగుహరికథకొందరి । కింపగుడ్రామాలుకొంద రింపగునవలల్
యింపగుకావ్యముకొందరి । కింపగునిదియందరకును నెంచగధరలోన్

గుంటూరు
మఖాం, పొన్నూరు.

ఇట్లు సుజనవిధేయుడు,
డి. కోటయ్యదాసు.

7. అయ్యా మీచేరచియింపబడిన ప్రహ్లాదచరిత్రమునంతయు చదివితిని.
ఉ॥ పలుకు లచానసత్కృపను । వ్యాకరణాదులనభ్యసింపకే

సలలితపద్యగద్యముల । చక్కగ [illegible] భక్తమానసం
బులు కతుకాబ్ధి దేలఁగ [illegible] । [illegible] జనుస్సయ [illegible] తిఁబు నో
వెలగల సుబ్బిరెడ్డి [illegible] వినియించితి [illegible] సమ్మతిన్॥

కం॥ పృథుపక్షసంఘటి [illegible] । చదువరులకు భక్తి ముక్తి [illegible] సమకూర్చెడి శ్రీ
భదమగు మీ ప్రహ్లాదని । [illegible] వలయును [illegible] కాలము [illegible] కణిన్॥

పాలకొల్లు
ప॥ గో॥ జిల్లా.

ఇట్లు విధేయుడు,
కిడియం తమ్మన్నకవి.

8. కం॥ శ్రీ [illegible] యా [illegible] । [illegible] వెలగల సుబ్బిరెడ్డి
కాయురారోగ్యశ్వైశ్వర్యము [illegible] ముగను । గలుగ [illegible] గాచు గాత॥

కం॥ అలవిధిరాజములం [illegible] యు యిల [illegible] వులలోన [illegible] మీనా
రలు రెడ్లని ప్రఖ్యాతిని । [illegible] సుబ్బిరెడ్డి [illegible] ములన్॥

కం॥ కవులైపండితు [illegible] । [illegible] పోషించుచుచిర కాలముగాఁ
భువినేలె రెడ్డి ప్రభువుల [illegible] పెతిపయ్య [illegible] । [illegible]॥

గీ॥ రాజరాజులునుమహారాజులయ్యి । [illegible] దగవహించి
వసుధనేలినరెడ్లుమీ [illegible] । [illegible] వెలగల సుబ్బిరెడ్డి॥

గీ॥ నీతివైరాగ్య [illegible] । [illegible] ముల్ వేడ్కనోడ
వినినజదివిన మోక్షు [illegible] । [illegible] వెలగల సుబ్బిరెడ్డి॥

కం॥ ధ్రువప్రహ్లాదని [illegible] । [illegible] వైన [illegible] ॥
భువిలోనణగి [illegible] । [illegible] చెండె [illegible]॥

రాజమండ్రి
10-9-26

ఇట్లు విధేయుడు,
బూరాపు లక్ష్మీనరసింహము.
ఇంపీరియల్ బ్యాంకి, పెంషనర్.

9. చం॥ చదివితినిది [illegible] । [illegible] సుబ్బిరెడ్డి దా
పదమ శమాది [illegible] । [illegible] నాడ శ్రీ
వర [illegible] ముకుందభక్తమది । [illegible]
విదితముగా రచిం [illegible] । [illegible] వానినిన్॥

ఉ॥ కేవలభక్తిచే [illegible] । [illegible] భక్తి సత్క [illegible]
భావము [illegible] కవి । [illegible]
భావముసత్కవుల్ హృదయ । [illegible] పద్మములందు [illegible] నెమ్మితో

దీనవలిచ్చిబ్రోచెదరు । దివ్యవచోవిభవంబునీకగుస్॥
గీ॥ భక్తిపారవశ్యమున స। ద్భక్తకథలు।వ్రాయఁగోరునీగ్రంథవారంబునందు
దోషనీరంబువిడనాడి తుష్టిమెరయ । గుణసుధన గవి హంసలు గొనుటతగును

పాలకొల్లు.
ప॥ గో॥ జి॥

ఇట్లు విధేయుడు,
పండిత, పామర్తి సూర్యప్రకాశశర్మ.

10. వీని గ్రంథకర్తయు ప్రకాశకులునగు వెలగల సుబ్బారెడ్డిగారు కృష్ణాజిల్లా మార్టేరు కాపురస్థులు క్షత్రియవంశమైన రెడ్డికులజులు శోభనాద్రి దాసను హరినామముచే ప్రసిద్ధులు. భక్తజనులకుండగు శ్రీమన్నారాయణుని పంచమవర్ష ప్రాయంబుననే సాక్షాత్కరింపజేసుకొనిన ధ్రువుని చరిత్రము హరికథారూపంబున రచించుట యెంతయు ప్రశంసనీయము. ఇందు గుణానుభవమను ప్రథమభాగమందనేక నీతులు సప్రమాణముగనుపదేశింపబడినవి. రెండవది కథాభాగము. భక్తుల రచనలయందు, భగవద్గుణానుభవమే ప్రధానముగాన ఛందోవ్యాకరణభంగంబులు పాటింపబనిలేదు. అచ్చుతప్పులు చాలాగలవు ద్వితీయముద్రణమున సవరింతురని తలంచెదము.

7—2—1923 దీనబంధు పత్రిక.

11. గ్రంథకర్త ప్రచ్ఛన్నక్షత్రియకులావతంసులైన రెడ్డివంశజులగు వెలగల సుబ్బారెడ్డిగారు. వీరిని మేము కొంతకాలమునుండి యెరుగుదుము. మేమననేల ఈసహ కవి శ్రీన్యాయదీపిక, రైతు, ఆంధ్రప్రకాశిక మొదలగు వార్తాపత్రికలలో ప్రజోపకారంబగు అనేక వ్యాసరాజంబులు వ్రాసియుండుటచే వీరి మృదుమధురవాక్యపదగుంభన పాండిత్యప్రకర్షనాదులెరుగనివా రుండరనితలంచెదము. అట్టి వీరిగ్రంథలు నీతి భక్తిజ్ఞానవైరాగ్యబోధకంబై సర్వజనశ్లాఘాపాత్రంబగుట కేమియభ్యంతరముండదు. గ్రంథములశైలి మృదువై అనేకనీతులుమిగుల సులభోపాయముగా యెల్లరు గ్రహించునటుల పొందుపరచియుండుటచే అజ్ఞానతిమిరభాస్కరమో యనునట్లు ప్రకాశించుచున్నవి. ఆంధ్రసోదరులిట్టి గ్రంథకర్తలకు తగిన ప్రోత్సాహమొసగుచున్న మున్ముందింకానిట్టి సద్గ్రంథంబులనేకంబులు వెలువడుటకు సందేహములేదు. వీరినింకను ఆయురారోగ్యైశ్వర్యాదులతో చిరకాలము రక్షించుగాక యని భగవంతుని ప్రార్థించుచుంటిమి.

ఆల్లిపూలగుంట,
చెంగల్పట్టుజిల్లా.

శ్రీయాదవకుల ప్రకాశిక.

12. ధ్రువుని చరిత్ర హరికథ. ఇది మార్టేరుగ్రామనివాసియు సత్క్షత్రియు లగు వెలగల సుబ్బారెడ్డిగారిచే రచియింపబడి తన్మిత్రులగు సత్తి రామిరెడ్డిగారివలన ప్రకటింపబడినది. ఇది పరమభాగవతోత్తములలో శ్రేష్ఠుండని ప్రఖ్యాతివడసిన ధ్రువునిచరిత్ర. ఇయ్యది స్త్రీపురుష బాలవయోవృద్ధుల కత్యంతోపయోగకముగానుండునట్లు పరమభక్తాగ్రేసరులచే రచియింపబడిన యనేకములగు శ్లోకములు ఇతిహాసము లంజేర్చి శ్రుతిస్మృతి పురాణేతిహాసములయందలి యనేకవిషయములను సప్రమాణముగ జూపుచు సందర్భానుసారంబగు కీర్తనలు హిందుస్తానిమట్లుతోడను నీతిభక్తిజ్ఞానవైరాగ్యంబులు వెల్లివిరియునట్లు రచియింపబడినది. వెల ప్రతి 1కి రు 0—12—0.

శ్రీరంగనాథనామసంకీర్తనలు. ఇది భక్తిజ్ఞానవైరాగ్యతత్వబోధ ప్రకాశికంబులగు నూతనవర్ణమెట్లుగల 103కీర్తనలతో విలసిల్లుచున్నది. ఇది శ్రీహరిభజనకోలాటము, చితారు తెలువలగువాటిపై పాడుటకు అత్యంతోపయుక్తంబుగా నుండునట్లు రచియింపబడినది. నవరసభరితము. ఇదియు పైగ్రంథకర్తగారు రచించినదే. వెల రు 0—3—0 లు

“మదనగోపాలశతకము” ఇదియు పైగ్రంథకర్తగారి విరచితమే. ఇది భక్తిరసప్రధానమై భక్తశిఖామణులకు నీతిభక్తిజ్ఞాన దర్పణమై స్త్రీపురుషబాలవయోవృద్ధులకత్యంతోపయుక్తమై నిత్యపఠనార్హమై యలరారుచున్నది.

వెల రూ 0—2—0 :7-5-1924 వ తేదీ తెలుగు పత్రిక, రంగూన్

13. ఇయ్యది వెలగల సుబ్బారెడ్డిగారి విరచితము. వీరు మిగుల భక్తిపరులగుట గ్రంథమేచాటుచున్నది, పాటలు, పద్యములు, వచనము, మొదలగునవిచేర్చి హరికథారూపంబున రచించుటచే నీతిపుంజమై అబాలగోపాలమువరకు కత్యంతోపయుక్తమై యలరారుచున్నది.

3-1-1923 వ తేదీ. శ్రీవైఖానసపత్రిక ఈగవారిపాలెము;

చెంగల్పట్టుజిల్లా.

14. ఇవి వెలగల సుబ్బారెడ్డిగారిచే రచియింపబడినవి. సాలవృక్షము తాను వసించుభూమియొక్క సారము తన తలతో జూపునట్లు రెడ్డిగారి భక్తిప్రపత్తులీ గ్రంథములవల్లనే గోచరము కాగలదు. ఈగ్రంథములగురించి యెంతగా వ్రాసినను తనివి తీరదు. శైలి సులభము. పదములా లోకానుభవము. యిట్టి గ్రంథములు వ్రాయుటకు చాలా లోకజ్ఞానమువుండవలెను. ధ్రువచరిత్రలో రసగుంభనము, ఇతిహాసములు చమత్కారకథలు మొదలగునవి అత్యంత సులభోపాయంబుగా గ్రహించునట్లు వ్రాసియుండుటచే నిది నీతిపుంజరంజితంబై నెట్టిరసహీనునికైనా అమందానందసందోహ

ము నందించి నీతిభక్తిజ్ఞాన వైరాగ్యులజేయుట కెంతమాత్రము సందేహము లేదు. ఇక మిగత గ్రంథములు కూడ నిందుకు తీసిపోవు ఈగ్రంథములు సర్వమతములవారిచే ఆమోదింపబడును గాక యని సర్వేశ్వరుని సన్నుతించుచుంటిమి.

22-11-1923 మదరాసు ఆంధ్రపత్రికాశిక.

15. కం॥ శ్రీవిశ్వాకులంబున । భూవిభులై రెడ్డిదొరలు పుట్టగ సిరల్
కేవిభులు సాటియనగను । కోవిదులై కీర్తి తోడ కుంభిని నేలెన్
గీ॥ అట్టి సుక్షత్రకులమున నవతరించి । భక్తిజ్ఞానాదిసంపత్తి బడసి సహజ
కవితచే కూరసత్కీర్తి గాంచితహహా । సుగుణముల జడ్డి సురగిడ్డి సుబ్బిరెడ్డి
కం॥ మిత్రమ నీవిరచితచా । రిత్రములతిభక్తిపాదమోక్షంబు తోడన్
చిత్రగతినుండె నీతికి । పాత్రంబై యొప్పె సకల భక్తులు జదువన్
ఉ॥ రయించగ దైత్యబాలధ్రువ । పీయుల గాథలు నింపు గొల్పుచు
న్నంచిత భక్తిసీధర । నద్భుతమొందగ జేయుచుండెనిల్
యించుక నెవ్వడైనమది । కిష్టము తోనివి జూచెనేని వా
న్నంచితమెల్ల పీడికడు । చక్కగ సద్గతి నొందు శక్యమే
కం॥ గురువర్యుని కృపచేతను । ధరనీకిట్టి సుబుద్ధి ధైర్యము హెచ్చెన్
మరుపకుము గురుని సతతము । విరివిగ చేకూరు సుగుణ విభవంబులిలన్
కం॥ రామానుజజియ్యరు శ్రీ । స్వామి నిరంగార్యగురుల సతతము మనమున్
ప్రేమించి దలచుచుండిన । కామితమీడేరకున్నె ఘనకృపనందా
గీ॥ ఆత్మకును సోదరుడవంచు నధికముగను । జెప్పితిని గాని వేరొండు జెప్పలేదు
బ్రాతృభక్తి నిమాయందు బరుపుమయ్య । నూరిజనగిడ్డి వెలగల సుబ్బిరెడ్డి
కం॥ అల శ్రీకృష్ణుని కృపచే । ఇలనాయువు సిరులు భాగ హెచ్చుగ కీర్తిన్
సలలితముగాంచకుందువె । వెలగల శ్రీసుబ్బిరెడ్డి వేల్పులగిడ్డీ॥

కోడూరు నరసింహాచార్యులు. జగన్నాథపురం గోదావరిజిల్లా.

16. గ్రంథకర్త వెలగల సుబ్బారెడ్డిగారు. గ్రంథములన్నియు నీతిభక్తిజ్ఞాన వైరాగ్యబోధకంబై స్త్రీపురుష బాలయోవృద్ధులకెల్లరకు అత్యంతపరమార్థమై యలరారుచున్నవి.

19-12-25 వ తేదీ నీలగిరిపత్రిక నల్లగొండ, నైజాము.

17. తమరు నాయందు దయయుంచి నొసంగిన ధ్రువచరిత్ర, మదనగోపాల

శతకము. శ్రీరంగనాథనామసంకీర్తనలు, ఉపరాపద్యములు సాంతంబుగా జదువ మదీ
యహృదయం బత్యంతాహ్లాదకరంబై తమ ప్రహ్లాదచారిత్రమునకై యెదురుచూచుచున్నది
అచ్చుపడినతోడనే ఒక ప్రతి నాకు వి. పి. ద్వారా కృపచేయగోరుచున్నాను.

అల్లూరం. }
రంగూన్ యిలాకా }
ఇట్లు,
సి. హేంచ్. రంగదాసు.

18. కం॥ శ్రీవిష్ణునాభియందున ♦ నావిధిజననంబుకాగ నతనిభుజములన్
భూవిభులుబుట్టిరందున ♦ కోవిదులై రెడ్డనంగ కుంభిని నేలెన్
కం॥ ఆ రెడ్డినృపులయందున ♦ పేరొందెనువంశ మొకటి పెద్దగ వెలగల్
వారిలో సుబ్బారెడ్డను ♦ ధీరుడు కలిధుర్వుడనంగ దీపిచేధరన్
గీ॥ బాల్యముననుండి శ్రీహరిభక్తిసల్ప ♦ సారసాక్షునికృపచేత సరసకవిత
గలుగరచియించెసత్కథల్ గానరసము ♦ చేత శ్రీసుబ్బిరెడ్డాఖ్యు డెన్నుమీర
కం॥ యేపాత్రమందుజూచిన ♦ శ్రీపతిభక్త్యతిశయించె జెన్నుగమూడుల్
నీపాత్రములుపఠించిన పాపమువిడనాడిపరము ♦ బడయకనున్నే
గీ॥ బ్రహ్మపుత్రుడన్నహజకవిధన్యుడనగ ♦ సుకవిగాయకులెల్లరుస్తుతియొనర్ప
జెందెదవుగాకజగతిపైచెలువుగాను ♦ సుగుణములజడ్డి సురగిడ్డి సుబ్బిరెడ్డి
రామచంద్రబావాజీ, బారువ, గంజాంజిల్లా.

19. అయ్యా, తమ గ్రంధములు వందనపూర్వకముగా నందుకొని సాంతము
గా జూచితిని యేపాత్రముజూచినను నీతిభక్తిజ్ఞానవైరాగ్యములే సరళముగా సుబోధ
మగుచుండుటచేనివి యెట్టిమూర్ఖుండైనను ఒక్కసారి తిలకించెనేని నతని హృదయ
ము జీవన్ముక్తికై తహతహపడకమానదు. కావున నివి స్త్రీపురుష బాలవయోవృద్ధు
లకెల్లరకునిత్యపఠనార్హమైయున్నవని నాయభిప్రాయము. నే సంచారములోనుండుట
చే వెంటనే జాబువ్రాయనందుకు నన్ను మన్నింతురుగాక.

సికింద్రాబాద్ }
24-5-1924 }
ఇట్లు
కనకగిరి రాజాబాయి.

20. శ్రీసుబ్బారెడ్డిగారు మాపాఠకులకు పరిచయమొనర్చవలసినంత క్రొత్త
వారు కారు. తఱచు న్యాయదీపికలో బ్రచురింపబడు వీరి వ్యాసపరంపరను దిలకించిన
యెల్లరు వీరికింగల సంఘభక్తియు వైదికాచారములంగల యత్యధికానురక్తియు ను
త్సాహజనకంబులగు పలుకుల పొందికయు నెఱుంగకపోరు. పైనవివరించిన పాత్రము

అన్నిటియందు భక్త్యుద్రేకముచే వెల్లువగా ప్రవహించు కవితాప్రవాహము దృగ్గోచరముగును. సంగీతపాఠముగలవారు కీర్తించుచున్న శ్రోతలు పరవశానందభరితులగుదురనుటకు సందియము లేదు. హరికథయు కీర్తనలును పూర్వము మననమాలించువాటికెంతయు వెనుకబడని ప్రణాళికతో బ్రణద్ధమొనర్పబడినవి. హరికథకాది సుపోద్ఘాతము శ్రీ మత్పరమహంస స్వామి. జి. యస్. బి. సరస్వతీగారిచే కూర్పబడియుండుటయేగాక కవిగాయక శిరోమణియగు బాబు పి. యస్. నౌషర్ వాంఛీగారిచే సవరింపబడి అనేకుల సదభిప్రాయములతో విరాజిల్లుచున్నది గావున నిది యెల్లరు మిగుల గౌరవింపదగియున్నది. "మదనగోపాలశతకము" మదనగోపాలమూర్తేయు మారకోటిసుందరాకారభదూరకూరధీర, యను మకుటముగల సీసపద్యములయందు, గపట సన్యాసుల మాయోపాయములు, కలికాలగురువుల మహిమలు భగవత్కృపారసము మున్నగు లోకానుభవవిషయములుగూడ విశేషముగ జేర్పబడియుండుటచే నీతిపుంజరంజితంబై యున్నది. దసరాపద్యములు ద్విపదయనందగునడక, నిందు శ్రీకృష్ణుని జననము మొదలు కంసుని వధదనుక వర్ణింపబడినది. ఈచిన్నపాత్రమునందు శృంగారమతిశయించిపోయి అవినీతిగల్పించుచున్నదని బ్రాహ్మణేతర శ్రేయోవిముఖులగు ప్రతిపక్షులనామదేయులై గవర్నమెంటునకు తెలియజేయనయ్యది పీనల్ కోడ్డు 292 వ శెక్షను ప్రకారము కేసు పెట్టబడినది. భాగవతదశమస్కంధమునందుగలయొక్క కందపద్యమునందలి శృంగారశ్రేష్ఠ్యాతికూడ సామ్యమందుటకువీలులేని యిద్దానింగూర్చి యుసహిష్ణుల ప్రయత్నము విఫలమగునట్లు వారి కుచ్చితమే బయల్పడునట్లు 245 వ శెక్షను ప్రకారము కృష్ణాజిల్లా తణుకుతాలూకా మేజస్ట్రీటుగారు కేసునుకొట్టివేసిరి. మొత్తముమీద వీరి గ్రంథములన్నియు నీతిభక్తిజ్ఞానవైరాగ్యాదులతో తులతూగుచుండుటచే స్త్రీపురుష బాలవయోవృద్ధులకెల్లరకు అత్యంత పఠనార్హమై వెలయుచున్నవి.

న్యాయదీపిక. 21—9—1922 మదరాసు.

21 కం॥ శ్రీరుక్మిణీకళత్రుండు । కారుణ్యముతోడసఖునిగాచినభంగిన్
ధీరుడుసుబ్బారెడ్డికి । కోరినవరమిచ్చిసిరులుగూర్చునుగాకన్

కం॥ పద్మభవుబుజములందున బ్రబలినట్టి। క్షత్రికులజాలు రేడులై ధాత్రిలోన
శాఖలధికంబుగామీరి సరసులందు। రాష్ట్రకూటులు రెడ్లుగా రహిజెలంగె

కం॥ ఆరాష్ట్రవంశమందున। క్రూరుండైనందుడనెడు కలహీనుడొకం
డారాజన్యులమించిన। శూరుండైకోరెవార్కి చుట్టంబవ్వన్

కవులు పండితులు అభిప్రాయములు.

కం॥ నందునిచెడుబాంధవ్యము। పొందగనిష్టంబులేక పోరాటంబున్
చెందతని తోడనెగడక। కొందరు ఈవిధముమారె కుంభినియందున్

కం॥ ఆనందునిదుర్బుద్ధిని। ఈనాటికిరెడ్డులారొ ఇదియొకచిత్రం
బానాడుపొందవేయులు। మానవపతివద్దనొదుగు మాడ్కిని జెందెన్

కం॥ రేడులురెడ్లుగమారెను। వాడలుబండ్లాయెనట్లు వసుధాస్థలిపై
చూడగచోద్యంబాయెను। రేడులు గాకున్నఘనులు రెడ్లెందురా

కం॥ రాజాధిరాజులై భువి। తేజంబుగనేలినట్లు తెల్పెడి శిల్పా
బాజాతివారలేగద। రాజులు రాకుదురునేలె రథసంబొప్పన్

గీ॥ ఆంధ్రమునరెడ్డిబిరుదంబువంటియున్న। వసుమతినిరాజగుణములు వదలనట్టి
రాష్ట్రలేరెడ్డిప్రభువులై రహిజెలంగి। తెలుగుభాషనువన్నెను తేరేముందు

కం॥ వెలగలసద్వంశంబున। సలలితముగనుద్భవించి సత్పురుషుండై
కలనైనబొంకకుండగ। నిలయేలెను తిరపరెడ్డి ఈభువియందున్

సీ॥ శ్రీధరాతలమందు జెన్నొందివెలగలాన్వయమునెక్కువుగ ప్రఖ్యాతిగాంచె
నామహావంశమందలరె తిరపారెడ్డి యతనిపుత్రుడు సుబ్బనాఖ్యవరుడు
నతనికిపుత్రుండు నతులితచరితుండు సుజనవిధేయుండు సుబ్బిరెడ్డి
యాసుబ్బరేడున కాత్మజుండైపుట్టి రాజయ్యయనుపేర తేజమలర

గీ॥ అతనికినిగంగమాంబను నాత్మజుండుగ। బుట్టి బాల్యంబునందునేమురవిరోధి
భక్తుడై కవితంబుసద్భక్తితోడ। చోద్యముగజెప్పనొనగెను సుబ్బరెడ్డి

కం॥ శ్రీరెడ్డిసత్కులంబున। కూరిమితోనుద్భవించి కులమునువన్నెన్
కేరుపుమీరగదెస్తివి। సూరివిధేయుడవునీవు సుబ్బారెడ్డీ

కం॥ ఏజాతివారలైనను। రాజావనగానుపిలిప భక్తితొవానిన్
నీజాతిమేదియనకను। రాజామన్నింతువయ్య రమ్యచరిత్రా

కం॥ కులరూపముగుణభేదము। కలనైనను నెంచవయ్య కడుపడినోహో
యిలనీదు తల్లిదండ్రులు సలిపిరొ యేవ్రతముతుండు సంతోషముగన్

సీ॥ షడ్వర్గములురెయింత చరచరలాగిన దిట్టంబుగావానిజట్టనేర్చు
నేవేళజూచిన నేకచిత్తంబున తత్త్వరహస్యమందు తపమొనర్చు
శృంగారమైనట్టి చేడియల్‌గనుగొన్న చెల్లెండ్రమనకంచు జెప్పనేర్చు
హితులగనిశయంత కౌతుకంబుతోడను నతిమృదువుగమాట లాడనేర్చు

గీ॥ ధరనుధర్మగుణంబులుదానెరింగి। విరివిగను గ్రంధములు వ్రాయ విద్యనేర్చె

సరసముగ సాధుమైత్రితసలుపనేర్చెడు। సుబ్బరెడ్డ్యాఖ్యవర్యుండు సుజనహితుండు

కం॥ మున్కోటివత్రము చేయగ। పక్కిధ్వజుకరుణచేత పాపములణచున్
దిక్కుమసకలతడటంచును। చక్కగబోధించు హితవ్రజంబున కెపుడున్

గీ॥ స్త్రీలు పురుషులుయనకను శ్రీకుబేర। సర్వవేదంబులను భువిన్ జదువవచ్చు
ననుచుకథలందు వాక్కుచే నమితముగను। జెప్ప నినుపొగడవశ మాదిశేషుకైన

కం॥ సలలితముగ విహృదయం। బలనారద వాలఖిల్య యతులుదలంచున్
యిల వెలగంవంశోద్భవ। పలుమరు నీగుణము లెన్నవశమే ధరలోన్

సీ॥ బాల్యంబునే బాల బ్రహ్మవ్రతముబూని బాగుగా యాపరాత్పరునిదలచె
ప్రహ్లాదధ్రువకథల్ రాణతోడను వ్రాసె భక్తివైరాగ్య భావంబునలర
యితరగ్రంథము దాను। వెతకకుండగనందు హితిహాసముల నెన్నొ వెతకి వ్రాసె
దానులయందున దయయుంచి దరిలేని ధర్మరీతులు అకడు దగరచించె

గీ॥ భళిరశేభాషునిటువంటి భక్తియుక్తి। నెచటజూడగ లేదు నేనింతవరకు
నిన్నుబోలినమనుజుండు నిలనుగలడె। సుగుణములజడ్డి సురగిడ్డి సుబ్బిరెడ్డి

కం॥ ధ్రువప్రహ్లాదుని చరితలు। నవరసములు నిండియుండె నరవరులెల్లన్
భువిలో భక్తిగజదివన। కవివతులై ముక్తిధరనుగాంచును వేగన్

కం॥ యతిగణనియమంబెరుగక। వితతిపురాణాదులైన వీక్షింపకయీ
గతిని గవిత్వము జెప్పగ। మతిమంతులు మీరటంచు మదినిదలంతున్

గీ॥ నిమ్నజాతులయన్నను నేర్పుమీర। చేరదీసియు ప్రేమను జిలికి వేగ
భక్తివైరాగ్యముల నిడుముక్తి వేగ। సుగుణములజడ్డి సురగిడ్డి సుబ్బిరెడ్డి

కం॥ లక్షాధికారివైనను। లక్ష్యము జేసెదవ సత్యలాభముగలుగన్
పక్షపాతము నెంచవు। కక్షసలేలేదు న్యాయకక్షియు గాకన్

కం॥ చిన్నప్పుడె పలువిధముల। గొన్నన విబుధాని తండ్రిగొనియాడెదవే
నిన్నేమని వర్ణించెద। నన్నానీమహిమ దెలియ నలవియె ధరణిన్

కం॥ శ్రీకొచ్చర్లకోలంబున। ప్రాకటముగనుద్భవించి భవ్యులదయచే
జోకతో వెంకటరత్నము। యీకృతలమునక్సరచించె నీపద్దములన్

గీ॥ వెలగఅకులాబ్ధిచంద్రుడైయలరునట్టి। సుబ్బరెడ్డాఖ్యవరునకుచుట్టివాలు
దాల్చుదివిజాలరక్షించు సరసిజాక్షు। దేవి యిలలోన సిరులిచ్చియింపుమీర

కొచ్చర్ల వెంకటరత్నం కవి. అత్తిలి.

N. B. ఇంకను అనేకాభిప్రాయములున్నవి. గ్రంథవిస్తరభీతిచే వదలితిమి.

22. చం॥ వెలగలమంచిమూర్తియము। వేటకగనన్ మదిహెచ్చురీతిగా
వెలగలపర్వసౌరభము। వేమరుదివ్యసుగంధమానటుల్

వెలగలలాటసంభరిత । విస్మృతి దివ్యకటాక్ష శ్రీజగన్
వెలగల సుబ్బిరెడ్డికృతి । వీనులకొప్పుమనోహరాకృతిన్
తే॥ గీ॥ చదువొకింతయు నెఱుగకసారసాక్షు పత్కథలు వ్రాయగల్గుట జగతివశమె
నీదుభక్తికి యూహకునిజముకవులు నబ్బురముజెందకుందురె సుబ్బిరెడ్డి॥

ఇట్లు కవిగాయకశిరోమణి
బాబు పి. యస్. నోషర్ దాసులు, గుంటూరు.

23. శా॥ నీ వైరాగ్యము నీకళావిభవమున్ నీవిష్ణుసంకీర్తన
ప్రావీణ్యంబును నీగుణోన్నతియు నీపద్మాక్షుసద్భక్తియున్
నీవిద్వద్వరసేవయున్ వినయమున్ నీసౌమ్య సౌశీల్యకాం
తావైముఖ్యము లెన్నఁదద్భుతము సుమ్మా సుబ్బిరెడ్డీగడున్॥
చం॥ ఎఱుగవు కావ్యపాఠములు నింతపఠించుట సుబ్బిరెడ్డినీ
వెఱుగవు పద్యలక్షణములేమి వచింప నిఘంటునామమే
యెఱుగవు భక్తియుంబోదవె నెట్టులొ యయ్యదియూతజేసి నీ
వెఱిగితి వౌరయింతకవి వేత్తలునిన్ను సహించి మెచ్చగన్॥
తే॥ గీ॥ భక్తివెల్గొందిపరదలై పారనీవు వ్రాయనేర్చిన ప్రహ్లాదవరధ్రువాది
కథలభక్త్యతిశయమును గాంచిబుధులు ముదజలధి మున్గిసోలలాడెదరు గాత॥

మొక్కలతిప్ప
గోదావరిజిల్లా.

ఇట్లు
శ్రీసముద్రాల వెంకటప్పలాచార్యులు,

24. అయ్యా తాము పరమకృపతో నాకిచ్చిన శ్రీమదనగోపాలశతకము శ్రీరంగనాథనామసంకీర్తనలు జదివితిని. ఆహా తాము పనివారలై విద్యాజ్ఞానంబు లేకయుండియు సాధుసజ్జనుల కుపయోగార్థంబుగా నీతి భక్తి జ్ఞానవైరాగ్యంబులు యింత సులభప్రాయంబుగా వ్రాయుటజూడ నాశ్రీయఃపతియే తమవాక్కునుండి పల్కించుచున్నట్లు గాన్పించుచున్నది. గావున మీరు రచియించు గ్రంథములలో నచ్చటచ్చట ఛందోవ్యాకరణదోషంబు లుండినను యుండవచ్చుగాని పండితులైనవారలవి యెట్లో దిద్దుకొని సారంబు గ్రహింతురని నాయభిప్రాయము. మఱియు తాము మదనగోపాల శతకములో దెల్పిన కలియుగ గురువుల మహిమ కపటసన్యాసుల స్థితి నారాయణ నామ మహిమజూచి మిగుల యానందించుటయేగాక దైవము యింకా తమకు తోడ్పడ గలందులకు భగవంతుని ప్రార్థించుచున్నవాడ.

నరసన్నపేట
గంజాంజిల్లా.

ఇట్లు,
వైశ్యరాజు వెంకటరాం బావాజీ.

25. అయ్యా తమరు నాయందు దయచేసి పంపించిన తామురచించిన శ్రీరంగనాథనామ సంకీర్తనలున్ను శ్రీమదన గోపాలశతకము ప్రహ్లాద ధ్రువచరిత్రలు హరికథలున్ను చూచితిని. నేను పండితుడను గాకున్నను నాయందింత దయచూపినందులకు తమ కనేకవిధముల కృతజ్ఞుడనగుచున్నాను. మరియు తమకృతివిషయములో నాఅభిప్రాయము వ్రాయుటలో పద్యరూపములో వ్రాయుట తృప్తిగానుండతగిన సంగతులు యిముడవని గద్యరూపముగా వ్రాసిపంపించితిని. నాకు దోచినమట్టుకు తమకవి పండితులకు పామరులకు సైతము నిత్యము పఠించతగినదిన్ని భక్తిరసప్రధానమైనదిన్ని అనుటకు సందియమించుకైన లేదు. మీరు నాయందు చూపిన గౌరవమునకు అనేక వందనములొనరించుచు యింతటితో ముగించుచున్నాడను.

ఇట్లు

ఆచంట	నుదురుపాటి లక్ష్మీనరసింహమూర్తి
18-11-21	హెడ్ మాష్టరు బోర్డుగరల్సుస్కూలు పెనుగొండ.

26. To M. R. Ry.,
Velagala Subbareddi Varma Garu.
Maruter, Kristna Dt.

I have carefully gone through your books by name Dhruva Charitra and Madanagopala Satakam. The style of Both books is simple and glowing. It is clearly brought in these writings great devotion and religious zeal. These books show a good many morals of the best sort which are to be adapted by each and every man. In other words, it is not far from the truth if I say that these books are the model of their kind with regard to devotion, zeal and morals. I need not specially point out the merits of Prahalada of the same fact. The readiri will covince themselves of its merits if they go through once.

MARUTER	Yours Faithfully,
West Godavary Dt.	Md. YUSUFF, s. v. G High School.

27. వీరిని నేను కొంతకాలమునుంచి యెరుగుదును. నేననేక నీకవి శ్రీన్యాయదీపిక, ఆంధ్రపత్రికాశిక, సైతు, మొదలగు వార్తాపత్రికలలో ప్రజోపకారంబగు ననేక వ్యాసరాజంబులు వ్రాసియుండుటచే వీరి మృదుమధుర వాక్య పదగుంభణపాండిత్య ప్రకర్షణాము తెలుగని వారుండరని తలంచెదను. అట్టి వీరి గ్రంథములు నీతిభక్తిజ్ఞానవైరాగ్యబోధకంబై సర్వజనశ్లాఘాపాత్రంబగుట కేమియభ్యంతరముండును. గ్రంథములందలి శైలి మృదువై అనేక నీతులు మిగుల సులభోపాయంబుగా నె

ల్లరు గ్రహించునట్లు నిందుపొందుపరచి యుండుటచే అజ్ఞానతిమిర భాస్కరమో యనునట్లు ప్రకాశించుచున్నది. ఆంధ్రసోదరులిట్టి గ్రంధకర్తలను ప్రోత్సాహ మొసగు చున్న మున్ముందింక నిట్టి గ్రంధములు వెలువడుటను సందేహ మేమి.

సత్యవరము, గ్రామ మునసబు.	ఇట్లు సజ్జన విధేయుడు, దుడే సుబ్బారాయుడు.

28. M. R. Ry., Velagala Subbareddi Varma Garu, Maruter.

I have carefully studied your "Dhruva Charitra" The story is interesting and full devotion. The style is simple and lucid. I am struck with the admiration, by the perusal of this book, to go through all the book compited by you, I can say that all your works are readable at all times by all men, women and children.

Medical Practitioner, NARSAPUR. } I am, Yours Sincerly, (Sd) K. N. MURTY NAIDU.

29. పంచరత్నములు.

వా॥ శ్రీమీరంగబయోధిదోచుసుధ గాంక్షింపంగ । దైత్యాళికిన్
వ్యామోహంబును । దేవకోటికమృతాస్వాదంబునుంగూర్చియు
త్యామోదంబెనయన్ రమాపరిణయ । వ్యాసక్తుడీవిష్ణుండి
చ్ఛామాత్రంబున సుబ్బిరెడ్డినిధరన్ । సాసన్ కృపన్నెప్పుడున్
సీ॥ పుట్టునాదిగహరి । పూజనుమదినిల్పి బ్రహ్మచర్యవ్రతంబు భక్తిమీర
నిష్కళంకముగా । నెరపుచుప్రజలను నాప్లవముగకడు సలుపుచుండుటి
నిమ్నజాతులగన్న నేర్పుతోదరిజేర చెడుమార్గములువీడ జెప్పుచుండు
సాధుసజ్జనులన్న । సరసజేరియు వేగ కుతుకసంభాషణల్ గొల్పుచుండు
గీ॥ భక్తులనుగన్న మనసార ప్రణుతిజేయు । వేణుగోపాలు నతిసదా వినుచునుండి
వెలగలకులాబ్ధిచంద్రుడై వెలయుచుండె । సుగుణములజడ్డి సురగిడ్డి సుబ్బిరెడ్డి
సీ॥ భక్తవరులగన్న భ్రాతృవర్యులగన్న । ప్రేమనుజూపెడి ప్రియతముండు
ముక్తిమార్గము వేగముంజేతబట్టియు । సరసుడైవిలసిల్లు సద్గుణుండు
పరదారలనుగన్న భగినిమాతలవలె । మదినెంచి ప్రేమించుమానవుండు
ఆచంద్రతారార్కమవనివిరాజిల్లు । గ్రంధముల్ వ్రాసిన కవివరుండు
గీ॥ కవితగల్గియుపరకవి గాయకులను । శక్తికొలదిగ ప్రేమించు సాధుహితుడు
వెలగలకులాబ్ధిచంద్రుండు విభవవరుడు । సుబ్బరెడ్డను నాముండు సూరిగుణుండు

సీ॥ వసుధపై వెలగల వంశమునకుచాల । వన్నెదెచ్చిన కులవర్ధనుండు
మనుజకోటిలోసుజన్మాశనియెకడు । ప్రఖ్యాతిబడసిన భక్తవరుఁడు
మూఢులకైనను ముక్తిమార్గము జెప్పి । యుద్ధరించెడిమహా యుత్తముండు
శత్రుమిత్రులనైన సమముగావీక్షించి । గారవించెడి మహాఘనయశుండు

గీ॥ సుకవిగాయకవినుతుండు సుజనహితుఁడు । సాధుచరితుండుమహితుండు సజ్జనుఁడు
సదయహృదయుండు వెలగలసద్గుణుండు । సుబ్బిరెడ్డార్యవర్యుండు నూరిగుణుఁడు

సీ॥ మీపూర్వులేకదా భూపతులైకడు । మంచిగాకీర్తినార్జించినారు
మీవారలేకదా మేదినిపైకడు । గుడిగోపురాల్ నెలకొల్పినారు
మీతాతలేకదా కారుణ్యవంతులై । పండితకవుల గాపాడినారు
మీవారలేకదా మెండుగాధరణిపై । దేశభాషకువన్నె దెచ్చినారు

గీ॥ అట్టి సుకృతకులముననవతరించి । నీదుపూర్వులదార్గన నెగడినావు
అహనీగుణగణములు నరయవశమె । సుగుణములజడ్డి సురగిడ్డి సుబ్బిరెడ్డి॥

1915 సం॥రమ డిశంబరు నెలలో బాబు. పి. యస్. నౌపరీవాంజీగార్కి బర్మాలో సీతాకళ్యాణము హరికథ అచ్చువేయించుటకై చందాపూర్వకంబుగా కొంత ద్రవ్యము బంపి 1916 యేప్రిల్ నెల మొదటివారములో బర్మానుండి శ్రీరంగము వెళ్లి తిరిగి స్వగ్రామమునకు వచ్చుచు గుంటూరు వెళ్లి సదరు గ్రంథకర్తను దర్శింప సంతసించి ఆశువుగా నీపై పద్యములు జెప్పిరి. మరియు 1917 వ సం॥రములో గుంటూరులో దేవాలయనిర్మాణమేర్పాటుచేయుచున్నానని తెలుప మార్టేరునుండి కొంత ద్రవ్యము వసూలు జేసిబంప కొన్ని పద్యములువ్రాసిరి. అవి గ్రంథవిస్తరభీతిచే ఇందుదహరించలేదు.
